సాక్షి పల్నాడు

ఆదివారం । 12 । నవంబర్ । 2023



రేషన్ పంపిణీ తనిఖీ
నరసరావుపేట: రేషన్ పంపిణీ తీరును జేసీ ఏ.శ్యామ్‌ప్రసాద్ శనివారం గుంటూరు రోడ్డులో తనిఖీ చేశారు. లబ్ధిదారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.



శని త్రయోదశి పూజలు
మాచర్ల: శనిత్రయోదశి పురస్కరించుకుని పాత మాచర్లలోని పలు ఆలయాలలో శనీశ్వరునికి శనివారం శనిత్రయోదశి పూజలు జరిగాయి.



క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోండి
తెనాలిఅర్బన్: క్రీడలపై ఆసక్తిని పెంపొందించుకోవాలని తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ అన్నారు. 2కె, 5కె, 10కె రన్‌లను ఆమె జెండా ఊపి శనివారం ప్రారంభించారు.

న్యూస్‌రీల్

విజయకీలాద్రిపై ప్రారంభమైన తిరు నక్షత్ర మహోత్సవం



తాడేపల్లిరూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని విజయకీలాద్రి దివ్యక్షేత్రంపై త్రిదండి చిన్నజీయర్ స్వామి తిరు నక్షత్ర మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభించారు. సాయంత్రం 4గంటలకు విజయకీలాద్రి దివ్యక్షేత్రం గిరిపరిక్రమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిక్రమణలో అహోబిల రామానుజ జీయర్‌స్వామి, దేవనాద రామానుజ జీయర్‌స్వామి, జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ మేనేజర్ పురాణం వెంకటాచార్యులు, జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వేదవిద్యార్థులు పాల్గొన్నారు. త్రిదండి చిన్నజీయర్ స్వామి వారి తిరునక్షత్ర మహోత్సవాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో మహిళలు తరలివచ్చారు.

14 నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

గుంటూరు ఎడ్యుకేషన్: 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఈనెల 14 నుంచి అరండల్‌పేటలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహిస్తున్నట్లు సంస్థ జిల్లా కార్యదర్శి కె.ఝాన్సీలక్ష్మి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 97 శాఖా గ్రంథాలయాల్లో సైతం వారోత్సవాల సందర్భంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వివరించారు. వారం రోజులపాటు సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు పుస్తక ప్రదర్శన, మహిళా దినోత్సవం, మెహందీ పోటీలు, కవి సమ్మేళనం, చర్చాగోష్ఠులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. విద్యార్థులకు చిత్రలేఖన, వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్, మ్యూజికల్ చైర్స్ పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాల నిర్వహణ ద్వారా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు, యువత, విద్యార్థులకు గ్రంథాలయాల ప్రాముఖ్యతను తెలియజేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

ద్రోణాదుల ఉపాధ్యాయుడికి బెస్ట్ టీచర్ అవార్డు



మార్టూరు: జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా ద్రోణాదుల ఎంపీపీ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు షేక్ జానీబాషా ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా చేతుల మీదుగా రాష్ట్రస్థాయి ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో సీఎం జగన్ సమక్షంలో జరిగిన వేడుకల్లో భాగంగా జానీబాషా పురస్కారం అందుకున్నారు. జానీ బాషాను ఎంఈవో వస్రాం నాయక్ ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

సాగునీటి సమాచారం

తాడేపల్లిరూరల్ (దుగ్గిరాల) : కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద శనివారం 3800 క్యూసెక్కులు విడుదల చేశారు. హైలెవల్ కాలువకు 212, బ్యాంక్ కెనాల్‌కు 1001, తూర్పు కెనాల్‌కు 115, పశ్చిమ కెనాల్‌కు 77, నిజాంపట్నం కాలువకు 260, కొమ్మమూరు కాల్వకు 1611 క్యూసెక్కులు విడుదల చేశారు.

సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 524.60 అడుగుల వద్ద ఉంది. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 840.80 అడుగుల వద్ద ఉంది.



శివకేశవులకు ప్రీతికరం..కార్తీకం

- అమరావతిలో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు
- 14 నుంచి కార్తిక మాసం ప్రారంభం



విద్యుత్ వెలుగుల్లో అమరావతి దేవాలయం (ఇన్‌సెట్‌లో) కార్తిక దీపం



అమరావతి: శివకేశవులకు అత్యంత ప్రీతికరమైన మాసం కార్తీకమాసం. నెల రోజులు పర్వదినాలుగా పరిగణిస్తారు. హిందూ సంప్రదాయం ప్రకారం పన్నెండు మాసాలలో కెల్లా కార్తీకమాసానికి అత్యంత ఆధ్యాత్మిక విశిష్టత కలిగినది. సూర్యుడు తులారాశిలో ప్రవేశించిన నుంచి నెల రోజులపాటు భక్తులు ఉపవాసం, స్నానం, దానం, దీపారాధన చేయటం సంప్రదాయంగా వస్తుంది. శివ ప్రీతికై అభిషేకం, విష్ణు ప్రీతికై తులసీ దళార్చన చేసేందుకు శైవ క్షేత్రమైన అమరారామం విశిష్టమైనది. పవిత్ర పుణ్య క్షేత్రమైన అమరావతిలో శివకేశవ ఆరాధనకు ఇంద్ర ప్రతిష్ఠితుడైన అమరేశ్వరుని, క్షేత్ర పాలకుడైన వేణు గోపాలస్వామిని, పవిత్ర స్నానమాచరించేందుకు కృష్ణానది ఉండటంతో భక్తులకు శివకేశవ ఆరాధనకు ఈ క్షేత్రం విశిష్టమైనదిగా ప్రసిద్ధి చెందింది.

పంచారామాల సందర్శన

అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోట పంచారామ క్షేత్రాలుగా ప్రసిద్ధి. ఈ క్షేత్రాలను భక్తులు ఒకే రోజు సందర్శించటం సంప్రదాయంగా వస్తుంది. కార్తీకమాసంలో పంచారామక్షేత్ర సందర్శనలో భాగంగా ప్రథమారామమైన అమరారామాన్ని ఆది, సోమ వారాలలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి సందర్శిస్తారు. వారికి స్వామి వారి దర్శనం, ప్రసాదం అందించటం వంటి కార్యక్రమాలు త్వరితగతిన పూర్తయ్యే విధంగా ఆలయ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. పంచారామ యాత్రికుల సౌకర్యార్థం దేవాలయం సోమవారం రాత్రి 10 గంటల వరకు తెరచి ఉంచుతారు. మిగిలిన రోజులలో 9గంటలవరకు తెరచి ఉంచుతారు.

స్వామికి విశేష పూజలు

కార్తీకమాసం సందర్భంగా ఆలయంలో భక్తుల పరోక్షంలో కార్తీకమాస నిత్యాభిషేక పథకం ద్వారా అమరేశ్వరస్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తారు. ప్రతి సోమవారం అమరేశ్వరస్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు ఉదయం ఐదు నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తారు. శుక్రవారం బాలచాముండేశ్వరీ అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు, కార్తీక పౌర్ణమికి కృష్ణానదిలో స్వామివారికి తెప్పోత్సవం, అనంతరం జ్వాలామాలికా దీపోత్సవం నిర్వహిస్తారు.

భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు

భక్తులకు వసతి, ఉచిత దర్శనం, ఉచిత ప్రసాదం, అన్నదానం, స్నాన ఘట్టాలలో తాత్కాలిక మరుగుదొడ్లు, స్త్రీలు దుస్తులు మార్చుకునే గదులు వంటి సౌకర్యాలను కల్పిస్తారు. అలాగే స్వామి ఆలయంలో సీసీ కెమెరాలు అమర్చి భక్తుల క్యూలైన్ల కదలికలపై నిరంతరం నిఘా ఏర్పాటు చేస్తున్నారు. స్నాన ఘాట్‌లలో భక్తులు స్నానమాచరించటానికి ప్రత్యేకంగా షవర్లు ఏర్పాటు చేస్తారు. నీటిలో లోతుకు వెళ్లకుండా పడవలను ఏర్పాటు చేసి దానిపై గజ ఈతగాళ్లను నియమించారు.

అమరావతి చేరుకునేదిలా...

- రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు అమరావతి మూడు రోడ్డు మార్గాల ద్వారా చేరుకోవచ్చు.
- గుంటూరు నుంచి ప్రతి 15నిముషాలకు బస్సు సౌకర్యం ఉంది.
- విజయవాడ నుంచి ప్రతి 30నిముషాలకు ఒక బస్ సర్వీసు ఉంది.
- సత్తెనపల్లి నుంచి ప్రతి అరగంటకు బస్సు సర్వీస్ ఉంది.

14 నుంచి అమరేశ్వరునికి శుద్ధ జలాలతో అభిషేకం



ప్రత్యేక మండల ఏర్పాటును పరిశీలిస్తున్న అధికారులు

అమరావతి: పంచారామ క్షేత్రాలలో ప్రథమారామక్షేత్రమైన అమరావతి అమరేశ్వరునికి ఈనెల 14వ తేదీ నుంచి పచ్చ కర్పూరంతో కూడిన శుద్ధజలాలతో అభిషేకం నిర్వహిస్తామని ఆలయ కార్యనిర్వహణాధికారి వేమూరి గోపినాథశర్మ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గర్భాలయంలోని అమరేశ్వరుని శివలింగాకారాన్ని కాపాడుకోవటానికి శుద్ధ జలంతో మాత్రమే అభిషేకం చేయటానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో ఆలయ ప్రకారంలో దక్షిణం వైపు ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపంలో అమరేశ్వరస్వామివారి చరలింగాన్ని ఉంచి భక్తులు తెచ్చిన ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహిస్తామని తెలిపారు.





గుంటూరు సిమ్స్ కళాశాలలో ముందస్తు దీపావళి సంబరాలలో వివిధ రాష్ట్రాల విద్యార్థినులు   బాణసంచా కాలుస్తున్న చిన్నారులు

వెలగాలి జ్ఞానదీపాలు

తెలుగు పండుగల్లో చిన్నా–పెద్దా అందరికీ సంతోషదాయకమైన పర్వదినం దీపావళి. జీవుడి పాపాలను, నరక బాధను పోగొట్టే పెద్ద పండుగ ఇది. 'తైలే లక్ష్మీ' అని లక్ష్మీదేవి ఏడాదిలో ఈ ఒక్కరోజు మాత్రమే నువ్వుల నూనెలో నివాసం చేస్తుందట. ఆ నువ్వుల నూనెతో ఆనాడు దీపాలు వెలిగించిన వారికి అలక్ష్మి పరిహారమై లక్ష్మీకటాక్షం సిద్ధిస్తుందని చెబుతారు. అందుకే అందరి ఇళ్లముందు దీపాల వరుసలు పేర్చి పండుగను చేసుకుంటారు. పూజా కార్యక్రమంలో పెద్దలు ఉంటే చిన్నారులంతా పండుగను ఆస్వాదిస్తూ టపాసులు కాల్చుకుని ఆనందిస్తారు. అందుకే 'చీకటి వెలుగుల రంగేళీ /జీవితమే ఒక దీపావళి / అందాల ప్రమిదల ఆనంద జ్యోతులు / ఆశలు వెలిగించు దీపాల వెల్లి' అని సినిమా పాట. ఆ పదాలు ఇవాల్టికీ అందరికీ అన్వయమే అవుతున్నాయి. ఎందుకంటే ప్రతివ్యక్తి జీవితంలో చీకట్లు ఆవరించి ఉంటాయి. అందులో పయనిస్తూ.. మార్గం కనపడక.. భయంతో కొట్టుమిట్టాడుతున్న వారికి ఈ పండుగ గొప్ప మార్గనిర్దేశనం చేస్తుంది. అందుకే ప్రతిఏటా ఈ పర్వదినాన్ని సద్వినియోగించుకుని ఈ చీకట్లు తొలగించుకోమని దీపావళి పండుగ సారాంశం. అజ్ఞానపు చీకట్లలో నుంచి బయటపడి జ్ఞాన దీపాలు వెలిగించుకోమని చెబుతుంది. ఎందుకంటే చీకటి ఎప్పటికీ తానే గొప్ప అనుకుంటుంది. అయితే దీపం దాని అహాన్ని దెబ్బతీసి తలకిందులు చేస్తుందట. అందుకే 'వైరాగ్య తైల సంపూర్ణే /భక్తివర్తి సమన్వితే / ప్రబోధ పూర్ణ పాత్రే తు/క్షిప్త దీపం విలోకయేత్' అని పెద్దలమాట. అంటే నిండైన ప్రమిద ప్రబోధమైతే ఆ ప్రమిద వైరాగ్యమనే నూనెతో నింపి భక్తి అనే వత్తిని వేసి జ్ఞానమనే దీపాన్ని మనమందరమూ వెలిగించుకోవాలని. అంతెందుకు కాస్సేపు మన ఎదురుగా ఎర్రగా, నాజూగ్గా ఉన్నానుకుని చిటపటలాడే సీమ టపాసులకు ఉన్న బడాయినీ, సీటుగా, దీటుగా ఉన్నాననుకునే ఆటంబాంబుల దర్పాన్నీ ఓ చిన్న అగ్గిపుల్ల అణిచివేస్తుంది. వాటిని తనకు బానిసలుగా చేసుకుని.. బూడిదగా మార్చి కాలగర్భంలో కలిసేలా చేస్తుంది. వాటిల్లోనే కాదు మనుషుల్లో ఈ అవలక్షణాలు ఉంటాయి. వాటికి దూరంగా ఉండమనే ఈ పర్వదిన సారాంశం. – గుంటూరు డెస్క్

విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఘనంగా 'ఉద్భవ్-2కే23'



మాట్లాడుతున్న ఎస్.సాయి సునీల్

చేబ్రోలు: చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో జాతీయ స్థాయి మేనేజ్‌మెంట్ మీట్ 'ఉద్భవ్-2కే 23' వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కైజెన్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ సౌత్ రిస్క్ హెడ్ ఎస్.సాయి సునీల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలన్నింటిలోకి అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం మనదేనని పేర్కొన్నారు. ఆటిట్యూడ్ పాజిటివ్ బిహేవియర్ మేనేజ్‌మెంట్ ట్రైనింగ్ సొల్యూషన్స్ ఫౌండర్ డైరెక్టర్ డాక్టర్ డీవీ రమణమూర్తి మాట్లాడారు. పలు పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, మెమొంటోలు అందజేశారు. టెక్ మహీంద్ర హెచ్‌ఆర్ బీ.అఖిల ఉన్నారు.

విద్యావ్యవస్థ బలోపేతానికి ఆజాద్ సేవలు ఎనలేనివి

- జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి
- కలెక్టరేట్‌లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



ఆజాద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జేసీ శ్యామ్‌ప్రసాద్, ఎమ్మెల్యే గోపిరెడ్డి

నరసరావుపేట: దేశంలో విద్యావ్యవస్థ బలోపేతానికి, పటిష్ఠతకు తొలి విద్యాశాఖ మంత్రిగా అబుల్ కలాం ఆజాద్ గట్టి పునాది వేస్తూ దేశానికి ఎన్నో విశేషమైన సేవలు అందించారని జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కొనియాడారు. స్థానిక కలెక్టరేట్‌లో శనివారం భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆజాద్ చిత్రపటానికి జేసీ, ఎమ్మెల్యేలతోపాటు డీఆర్వో కె.వినాయకం, షేక్ కార్పొరేషన్ చైర్మన్ ఆషా బేగం ఖాజావలి, ఏపీ గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ షేక్ జానీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ దేశ అభ్యున్నతికి తన వంతు సహకారం అందించారని పేర్కొన్నారు. ఐటీఐ కళాశాలలు, యూజీసీ లాంటి సంస్థలను నెలకొల్పి విద్యావ్యవస్థకు ఆజాద్ అందించిన సేవలకు గుర్తుగా దేశంలో ఆయన పేరు మీద ఎన్నో విద్యాసంస్థలను నెలకొల్పారని గుర్తు చేశారు. ఆజాద్ సేవలు భావితరాలకు స్ఫూర్తిదాయంగా నిలుస్తాయని పేర్కొన్నారు. షేక్ కార్పొరేషన్ చైర్మన్‌తోపాటు వైఎస్సార్ సీపీ మైనార్టీ జిల్లా కార్యదర్శి సయ్యద్‌ఖాదర్‌బాష, పట్టణ అధ్యక్షుడు మహబూబ్‌బాష, శంకరభారతీపురం హైస్కూలు ఉపాధ్యాయులను సన్మానించారు. విద్యార్థినులు జాతీయగీతం ఆలపించారు. కార్యక్రమంలో జిల్లా మైనారిటీస్ వెల్ఫేర్ అధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ముఖ్యమంత్రి



కృష్ణా జలాశయంలో చేపపిల్లలను విడుదల చేస్తున్న కుర్రి సాయి మార్కొండారెడ్డి

విజయపురిసౌత్: రాష్ట్రంలో మత్స్యకారుల కుటుంబాలకు జీవనోపాధి కల్పించి వారి జీవితాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెలుగులు నింపుతున్నారని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి అన్నారు. శనివారం పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు మాచర్ల మండలంలోని అనుపు కృష్ణా జలాశయంలో మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డితో కలిసి 10.20లక్షల చేపపిల్లలను విడుదల చేశారు. కార్యక్రమంలో మాచర్ల మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు మండ్లి పెద్ద మల్లుస్వామి, జిల్లా మత్స్యశాఖ అధికారి ఎస్ సంజీవరావు, ఎఫ్‌డీవో శ్రీనివాసరావు, మత్స్యశాఖ సహాయ పర్యవేక్షకులు పిల్లి వెంకటరమణ, మత్స్య సహకార సంఘం నాయకుడు కారే మునలయ్య, బెల్లంకొండ మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు ఎం.మునలయ్య, సర్పంచ్ గోగిరెడ్డి వెంకట్రావమ్మ వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

మంత్రి రజిని దీపావళి శుభాకాంక్షలు



చిలకలూరిపేట: ప్రజలకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజిని దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి అంటే వెలుగుల పండుగ అని, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అయిన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. దీపావళి శుభ సందర్భంగా సరికొత్త వెలుగులు అందరి జీవితాల్లో ప్రకాశించాలని ఆకాంక్షించారు.

విద్యా సంస్కరణలకు ఆద్యుడు ఆజాద్

మంత్రి అంబటి రాంబాబు



పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆజాద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి: దేశ విద్య వ్యవస్థను పటిష్టపరిచేందుకు.. విద్యా సంస్కరణలకు ఆద్యుడు భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలోని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో శనివారం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవం నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ దేశంలో ఉన్నత విద్యారంగానికి నిరుపమాన సేవలు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అందించారని కొనియాడారు. భారత ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యా సంస్కరణలకు నాంది పలికిందన్నారు. జాతీయ విద్యా విధానం ద్వారా సుస్థిర అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. ఆలోచనలు ప్రపంచ స్థాయిలో ఉండాలని సూచించారు. విద్య ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని మౌలానా అబుల్ కలాం ఆజాద్ భావించారని అదే మార్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముందుకు సాగుతూ విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చారని వివరించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జాతీయవాదిగా, హిందూ ముస్లిం ఐక్యత కోసం కృషి చేసిన సుప్రసిద్ధ నేతగా, ఆయన స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయమన్నారు. ఆయనతో పాటు సత్తెనపల్లి మాజీ శాసన సభ్యుడు యర్రం వెంకటేశ్వరరెడ్డి, గుంటూరు మిర్చి యార్డు చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, నియోజకవర్గ నాయకుడు పక్కాల సూరిబాబు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు, మున్సిపల్ వైస్ చైర్మన్లు షేక్ నాగుర్ మీరాన్, రమావత్ కోటేశ్వరావు నాయక్, పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలి, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు అచ్యుత శివప్రసాద్ పాల్గొన్నారు.



జిల్లా పోలీసు కార్యాలయంలో ఆజాద్ చిత్రపటానికి పూలు చల్లి నివాళులర్పిస్తున్న ఎస్పీ రవిశంకర్‌రెడ్డి

విద్యాభివృద్ధికి ఆజాద్ కృషి

నరసరావుపేట: దేశంలో విద్యాభివృద్ధికి అబుల్ కలాం ఆజాద్ అంకితభావంతో పనిచేశారని పల్నాడు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి పేర్కొన్నారు. అబుల్ కలాం జయంతిని పురస్కరించుకుని శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎస్పీతో పాటు ఇతర పోలీస్ అధికారులు పూలు చల్లి ఘన నివాళులర్పించారు. ఎస్పీ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడిగా, దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన అబుల్ కలాం అసలు పేరు మొహియుద్దీన్ అహ్మద్ అన్నారు. అబుల్ కలామ్ అనేది ఆయనకు బిరుదని, ఆజాద్ అనేది ఆయన కలం పేరు అన్నారు. అరబిక్, ఇంగ్లిష్, ఉర్దూ, హిందీ, పర్షియన్, బెంగాలీ భాషలలో మంచి ప్రావీణ్యత ఉందన్నారు. స్వయంగా సాహితీవేత్త అయిన ఆయన ఇండియా విన్స్ ఫ్రీడమ్ అనే పుస్తకాన్ని రాశారన్నారు. 14 ఏళ్ల పిల్లలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించే ఆలోచనను ఆయనే ముందుకు తెచ్చారని, ప్రతి ఒక్కరూ ప్రాథమిక విద్యను పొందడం వ్యక్తి జన్మహక్కుగా పరిగణించాలని, లేదంటే పౌరులుగా తమ విధులను పూర్తిగా నిర్వర్తించలేరని పేర్కొన్నారన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎస్‌కే చంద్రశేఖర్, డి.రామచంద్రరాజు, డీఎస్పీ కేవీ మహేష్ పాల్గొన్నారు.

టపాసుల విక్రయాలకు అనుమతులు తప్పనిసరి

రేంజ్ ఐజీ పాలరాజు

నగరంపాలెం: గుంటూరు జిల్లాలో లైసెన్స్ లేకుండా టపాసులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని గుంటూరు రేంజ్ ఐ.జీ., జిల్లా ఇన్‌చార్జి ఎస్పీ జి.పాలరాజు శనివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. టపాసులు విక్రయించే ప్రాంతాల్లోనూ జాగ్రత్తలు పాటించకపోయిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో బాణ సంచా విక్రయాల లైసెన్సు పొందిన దుకాణాల్లోనే ప్రభుత్వ నిబంధలనకు అనుగుణంగా బాణసంచా విక్రయించాలని తెలిపారు. అదే విధంగా బాణాసంచా లైసెన్సుదారులు బహిరంగ ప్రదేశాల్లో నిర్ణీత కొలతలప్రకారం దుకాణాలు ఏర్పాటు చేయాలన్నారు. నీరు, ఇసుక, అగ్నిమాపక సామగ్రిని సిద్ధంగా ఉంచాలని తెలిపారు. లైసెన్సుల్లేకుండా టపాసులు తయారీ, నిల్వ చేసి విక్రయించిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలో బాణసంచా అక్రమ విక్రయాలు, నిల్వల సమాచారం ఉన్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. గుంటూరు రేంజ్ పరిధిలో పోలీస్ అధికారులు, సిబ్బందికి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ముగిసిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు

బాలురు, బాలికల విభాగాల్లో విశాఖ, గుంటూరు జట్లు విజేతలు



ప్రథమ స్థానంలో నిలిచిన గుంటూరు బాలికల జట్టు

అరకులోయ టౌన్: ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కంతబౌంషుగుడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అండర్-14 రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు శనివారంతో ముగిశాయి. బాలుర విభాగంలో ప్రథమ స్థానంలో విశాఖపట్నం జట్టు, ద్వితీయస్థానంలో చిత్తూరు జట్టు, తృతీయ స్థానంలో శ్రీకాకుళం జట్టు నిలిచింది. బాలికల విభాగంలో ప్రథమస్థానంలో గుంటూరు జట్టు , ద్వితీయ స్థానంలో విశాఖపట్నం జట్టు, తృతీయ స్థానంలో పశ్చిమ గోదావరి జట్టు నిలిచాయి. విజేతలకు ఇన్‌చార్జీ డీఈఓ గిడ్డి అప్పారావు నాయుడు పతకాలు, ధ్రువపత్రాలు, షీల్డులు అందజేశారు. విజేతలకు బహుమతి ప్రదానం కార్యక్రమంలో డెప్యూటీ డీఈఓ చెల్లయ్య, డీఎస్‌డీవో జగన్ మోహన్‌రావు, స్కూల్స్ గేమ్స్ జిల్లా సెక్రటరీ సూరిబాబు, నియోజక ఇన్‌చార్జి సత్యవతి, అసిస్టెంట్ సెక్రటరీ సద్దు, పీడీ, పీఈటీల ఆర్గనైజింగ్ కార్యదర్శి భూపతిరాజు పాల్గొన్నారు.

లెక్చరర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

యడ్లపాడు: జిల్లా విద్య శిక్షణ సంస్థ డైట్ బోయపాలెంలో రెండు లెక్చరర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డైట్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ఎం సుభాని శనివారం తెలిపారు. గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి పి.శైలజ ఆదేశాల ప్రకారం... ఫిజికల్ సైన్స్, కంప్యూటర్ ఎడ్యుకేషన్ సబ్జెక్టులు బోధించేందుకు డెప్యూటేషన్ విధానంపై పనిచేయుటకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఫిజికల్ సైన్స్ సబ్జెక్టుకు.. ఎమ్మెస్సీ (ఫిజిక్స్/కెమిస్ట్రీ)లో కనీసం 55శాతం మార్కులు, ఎంఈడీలో 55 శాతం మార్కులతో ఉత్తీర్ణత, అలాగే కంప్యూటర్ ఎడ్యుకేషన్‌కు.. ఎమ్మెస్సీ కంప్యూటర్స్ లేదా ఎంసీఏలో 55శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. పంచాయతీరాజ్, ప్రభుత్వ యాజమాన్య స్కూళ్లలో పనిచేసే వారికి ప్రాధాన్యం ఉంటుందన్నారు. స్కూల్ అసిస్టెంట్ క్యాడర్‌లో కనీసం పదేళ్ల సర్వీసు పూర్తి చేసి ఉండాలన్నారు. హైస్కూల్‌లో పనిచేస్తున్న హెచ్‌ఎంలు కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జోన్-3లో పనిచేసే ఉపాధ్యాయులు ఇందుకు అర్హులుగా పేర్కొన్నారు. నియామకం అయిన వారు కనీసం 1-3 ఏళ్ల మధ్య కాలం పనిచేయాల్సి ఉంటుందని వివరించారు. 2023 జూలై ఒకటి నాటికి దరఖాస్తుదారుని వయస్సు 58 ఏళ్లకు మించరాదన్నారు. జీతభత్యాలు డైట్ ద్వారానే ఇవ్వనున్నట్లు తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన వారు ఈనెల 14 నుంచి 19వ తేదీలోగా డైట్ కళాశాలలో తమ దరఖాస్తుల్ని సమర్పించుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు సెల్ నంబరు 90523 43447కు సంప్రదించాలని కోరారు.

రోలర్ స్కేటింగ్ అసోసియేషన్‌కు నూతన సారథ్యం



జిల్లా రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

గుంటూరు వెస్ట్ (క్రీడలు): రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక జరిగిందని అసోసియేషన్ ఫౌండర్ మెంబర్ పి.థామస్ చౌదరని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్ష, కార్యదర్శులుగా చిలుకూరి నీలిమ, పానిగేటి శ్రీకాంత్ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా ఎం.సురేష్, ఉపాధ్యక్షులుగా షేక్ మస్తాన్, ప్రసాద్, కోశాధికారిగా జాస్తి హరిబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు. ఎన్నికల పరిశీలకులుగా శాప్ నుంచి చీఫ్ కోచ్ జి.వెంకటేశ్వర రావు, జిల్లా ఒలింపిక్ అధ్యక్షులు చల్లా వెంకటేశ్వర రెడ్డి వ్యవహరించారని చెప్పారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION
■ APOSS ద్వారా డైరెక్ట్ 10th, ఒకే సం||లో ఇంటర్, 3సం||లలో BA, BCom, BSc, 2 సం||లో MA, MCom, MSc, MBA. V.S.R.హైస్కూల్, ఏటుకూరు రోడ్డు, గుంటూరు. ✆ 9885116550, 7013813391

COACHING
■ లాంగ్‌టర్మ్ కోచింగ్ ఫర్ EAPCET-2024 (AP & TS) అత్యుత్తమ ఫ్యాకల్టీచే విద్యాబోధన. హాస్టల్ వసతి కలదు. ఇంటర్ ట్యూషన్స్ చెప్పబడును. సంప్ర|| శ్రీదివ్య ఇన్‌స్టిట్యూషన్స్, 2/3, అరండల్‌పేట, గుంటూరు. 73967 55801

REAL ESTATE
■ గుంటూరు సిటీ శ్యామలానగర్‌లో 100% గేటెడ్ కమ్యూనిటీ వాస్తు ప్రకారం & 100% పూర్తి సౌకర్యాలతో ఈస్ట్ & వెస్ట్ ప్రీమియం డూప్లెక్స్ విల్లాస్ అమ్మకానికి కలవు. ✆ 8328419438

■ గుంటూరు జిల్లా గోరంట్ల, పెద్దకాకాని, అగతవరప్పాడు, వెనిగండ్ల, నంబూరు, కాజా, మంగళగిరి, నంబూరు ఏరియాలో అ.కో. డైరెక్ట్ పార్టీ.. 9032113388

COMMERCIAL FOR SALE
■ కమర్షియల్ స్థలం అమ్మబడును. తెనాలి, గంగానమ్మపేట 60 అడుగుల మెయిన్ రోడ్‌లో తూర్పు దిక్కు గల 39×95 కొలతలు గల 400 గజముల స్థలం అమ్మబడును. గజం 2,00,000/- సంప్ర|| 9107 164 164

FLAT FOR SALE
■ గుంటూరు ఇన్నర్‌రింగ్ రోడ్డు భగత్ సింగ్ బొమ్మ దగ్గర రెడీ టూ అక్యుపై 3BHK, 2400SFT, ఫుల్లీ ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్ అమ్మకానికి కలదు. సంప్ర|| 9490960449

■ శ్రీనగర్ 1వలైన్, గుంటూరులో కమర్షియల్‌గా వాడుకకు అనువైన రెండంతస్తుల బిల్డింగ్ మరియు పోస్టల్ కాలనీ 4వ లైన్‌లో North Facing 2 BR (1100 Sft) అపార్ట్‌మెంట్ ఫర్నిచర్‌తో సహా అమ్మకమునకు కలవు. 7901444957

■ న్యూ కన్‌స్ట్రక్షన్ గృహ ప్రవేశానికి సిద్ధముగా ఉన్న 2BHK ఫ్లాట్స్ 7 అమ్మకానికి కలవు. పాతగుంటూరు, నందివెలుగు రోడ్డు, రైల్వే బ్రిడ్జి ప్రక్కన. 9989476707, 8247548886

■ Guntur SVN colony 4th Line (post office road) North facing Premium 3BHK newly constructed apartment for Sale. 2650 Sft. Per floor 1 apartment. Full furnished. Contact 7989318133

■ కొత్తగా నిర్మించబడిన డీలక్స్ ఫ్లాట్ అమ్మబడును. 2400 Sft. ఫస్ట్ ఫ్లోర్, కార్ పార్కింగ్ కలదు. కార్తికేయ రెసిడెన్సీ సెకండ్ లైన్, LIC కాలనీ, స్తంభాల గరువు, గుంటూరు. ఫోన్: 79826 58479, 81064 79204

■ 2 BHK, 3 BHK అపార్టుమెంట్లు అందుబాటు ధరకే అమ్మకం. విజయవాడ, మంగళగిరి NRI హాస్పిటల్ వెనుక గేటెడ్ ట్రిపుల్ గార్డెన్స్‌నందు కొనదలచిన వారు కాల్ చేయండి. ఫోన్: 98480 82879

HOUSE FOR SALE
■ గుంటూరు సంపత్‌నగర్ ఎక్స్‌టెన్షన్ కొబ్బరి తోటలో 110చ||గ|| బిల్డింగ్ అమ్మకానికి కలదు. నెలకు 15000/- అద్దె వస్తుంది. సంప్రదించండి. ఫోన్ : 9704198787

■ పల్నాడు జిల్లా మాచర్ల ... 2380 చ.అ. విస్తీర్ణం, 86.62 చ.గ. ... 3 BHK ఫ్లాట్- ప్రభుత్వ రంగ బ్యాంక్ ద్వారా వేలం. సం|| 7386823173, 9440201771

OLD BUILDING
■ పాత బిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకుల షెడ్‌లు పగలగొట్టబడును. పాత కలప, దర్వాజాలు, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్ర|| 9703290782, 9700442419

PLOT FOR SALE
■ గుంటూరు, పొన్నూరు రోడ్, బి కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ ఎదురు, కరెంట్ ఆఫీస్ వెనుక గల 700.75గజాల స్థలం అమ్మబడును. సంప్రదించండి. 9701824383

■ గుంటూరు గోరంట్ల నందు అమరావతిరోడ్డుకు దగ్గరలో 200చ||గ|| ప్లాట్ ఫర్ సేల్ క్లియర్ టైటిల్, స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్ర|| ✆9502168948

■ గుంటూరు బస్టాండ్‌కి 6.కి.మీ బుడంపాడు రోడ్ ప్రక్కనే 15 ఎకరాలలో పూర్తి డెవలప్ వెంచర్ నందు 165చ.గ ప్లాట్లు చ.గజం రూ.8500/- మాత్రమే. 8317528192

■ బావట్ల, చెరుకుపల్లిలో మెయిన్ రోడ్డు దగ్గర తూర్పు దిక్కు 168/196గ||, గజం 8300 డైరెక్ట్ పార్టీ. 8341323726, 7993739039

■ గుంటూరు విద్యానగర్ 1వలైను చివర సీతయ్య దొంకలో దక్షిణ, పడమర రోడ్డుకి అనుకొని ఉన్న స్థలాలు 912చ||గ||, 456చ||గ|| అమ్మబడును. 6305874799

■ గుంటూరు రింగ్‌రోడ్డు సెకండ్ ఫేస్‌లో ఇళ్లకి మధ్యలో మెయిన్ రోడ్డు దగ్గరగా పడమర ఫేసింగ్ కలిగిన 146చ||గ|| స్థలం అమ్మబడును. (23.5×56 =146) డైరెక్ట్ ఓనర్. 6305874799

■ గుంటూరు, ఏటుకూరు, బుడంపాడు గుంటూరులో CRDA అప్రూవల్ లే అవుట్‌లో ఇండిపెండెంట్ హౌసెస్ / ప్లాట్స్, నరసరావుపేటలో DTCP అప్రూవల్ ప్లాట్స్ కలవు. 8464927726

■ గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్-ఫేజ్-2 శ్రీ కన్వెన్షన్ కళ్యాణమండపం వెనుక భాగంలో ఇండ్లు మధ్య శక్తినగర్‌లో రోడ్‌కు 2వ బిట్ పడమర దిక్కు గల 55×176 కొలతలతో 1077గజాల స్థలం అమ్మబడును. సంప్ర|| 9107 164 164

■ 157 గజముల కమర్షియల్ స్థలము అమ్మకానికి కలదు. హాస్పిటల్స్, ల్యాబ్స్ & గెస్ట్ రూమ్స్‌కు అనుకూలం గుంటూరువారితోట 5వ లైను. 7799998828, 9704269595

■ గుంటూరు, విజయవాడ మహానగరాలలో అత్యంత ఆధునాతన నివాసయోగ్యమైన ఇళ్ళు, డ్యూప్లెక్స్ హౌసెస్ ఓపెన్ ప్లాట్లు అతితక్కువ ధరలలో లోను సౌకర్యంతో కలవు. ప్రత్యేక ఆఫర్ కోసం సంప్ర: 74161 61625

SITE FOR SALE
■ గుంటూరు సిటీ, నెహ్రూనగర్ 2వలైను, 1వ అడ్డరోడ్డు, డోర్‌నెం. 8-9-46 నందు గల చ||గ|| 225-8/9లు ఇంటి స్థలం అమ్మకమునకు కలదు✆7569527117

TO-LET
■ గుంటూరు, లక్ష్మీపురం మెయిన్‌రోడ్, చంద్రమౌళీనగర్ 3/1 నందు 3 అంతస్తులు గల కమర్షియల్ ప్రాపర్టీ హాస్పిటల్స్, జిమ్, విద్యాసంస్థలు, రెస్టారెంట్స్, గెస్ట్‌హౌస్, స్పాసెంటర్స్ కు అద్దెకు కలదు. రెంట్ 1,50,000/- ✆ 8465901139

■ గుంటూరు స్తంభాలగరువు చౌదరిపేటలో 3 అంతస్తుల బిల్డింగ్‌లో 1St ఫ్లోర్,2nd ఫ్లోర్ పెంట్ హౌస్ అద్దెకు ఇవ్వబడును. కారు పార్కింగ్ కలదు. ఫోన్ : 9704198787

■ విజయవాడ, గుంటూరులో సింగిల్‌గా ఉండే ఆడ, మగ బ్యాచిలర్స్‌కి రూమ్స్ ఇవ్వబడును. సింగిల్‌గా ఉండే బ్యాచిలర్స్‌కి రూమ్స్ ఇచ్చే వారు సంప్రదించండి. ✆ 95533 54288

TO-LET COMMERCIAL
■ గుంటూరు, బ్రాడీపేట 4/7వ లైన్, SOCH షాప్ పైన 1st ఫ్లోర్ మరియు 2nd ఫ్లోర్ (ఒక్కొక్క ఫ్లోర్ 1280 Sft) సెల్లార్, మున్సిపల్ వాటర్ వసతితో అద్దెకు కలదు. 9177970111

■ గుంటూరు, కొత్తపేట, గౌరిశంకర్ థియేటర్ దగ్గర G+1 బిల్డింగ్ 5,000 S.Ft., హాస్పిటల్స్, ల్యాబ్స్, గోడౌన్స్ కొరకు అద్దెకు ఇవ్వబడును. Cont: 94415 04944.

SERVICES
■ క్రొత్తగా జాబ్‌లో చేరిన అసిస్టెంట్ మేనేజర్స్ అన్నివిభాగములలో HRకు సంబంధించి సలహాలు /బేసిక్స్ మీద ట్రైనింగ్ ఇవ్వబడును. ఫాడి పరిశ్రమ/ఇతర రంగాలలో వారు సం||9440070512

ASTROLOGY
■ 41 సం|| అనుభవంతో జ్యోతిష - వాస్తు సలహాలకు సంప్ర: A.ఉమామహేశ్వరరావు B.Sc., వాస్తు సామ్రాట్, దైవజ్ఞ రత్న, వాస్తు సింహ 9848088555.Youtube: umajee videos

BOREWELLS
■ విజయ బోర్‌వెల్స్ 4-1/2, 6-1/2, 7" & 8" అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. హరిహరమహల్ ఎదురుగా, L.V.R క్లబ్ ప్రక్కన, గుంటూరు. 9866222717, 9848183887

BUSINESS OFFER
■ తక్కువ పెట్టుబడితో మీ ఇంటి వద్దనే ఉండి అగర్‌బత్తి ప్యాకింగ్ చేయగల లేడీస్ కావలెను. జీతం: 3000-15,000వరకు. సంప్ర|| 8977472018, 8977482018

HOME CARE SERVICES
■ మదర్ థెరిస్సా హోమ్‌కేర్ సర్వీసెస్ శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు, పేషంట్ల సేవకు, వంట, ఇంటిపని, బేబి కేర్ పురుషులు/స్త్రీల వర్కర్స్ పంపించబడును✆8143863633, 8143873633

■ సిరి హోమ్ కేర్ సర్వీస్ ఆంధ్ర/తెలంగాణ/ రాయలసీమ లలో 24 గం.లు వృద్ధులకు , పేషంట్ల సేవకు, ఇంటి/వంటపని,బేబీ కేర్ కొరకు M/F మీ ఇంటికి పంపగలము. ✆ 8019 445 484, 9014 166 828

HEALTH CARE
■ విజయవాడ, గుంటూరులో మంచి ఆరోగ్యం కొరకు రోగాలు రాకుండా యోగా, మసాజ్ థెరపీ, డైట్ ప్లాన్, జీవనశైలి చెప్పబడును. స్త్రీలకు ఉచితంగా నేర్పబడును. ✆ 95533 54288

WANTED
■ M/F టెలికాలర్స్, సూపర్‌వైజర్, సిస్టమ్ ఆపరేటింగ్, మార్కెటింగ్ & రికవరీ ఎగ్జిక్యూటివ్, రిసెప్షనిస్ట్, సెక్యూరిటీ గార్డ్స్, హౌస్ కీపింగ్. ✆6305756663,9898707374

■ గుంటూరు శాఖాహార రెస్టారెంట్‌లో పని చేయుటకు కెప్టెన్ సూపర్‌వైజర్, క్యాషియర్, కంప్యూటర్ ఆపరేటర్, స్టోర్‌బాయ్స్, వెయిటర్స్ కావలెను. ✆6305054647

■ చెన్నై తలపతి ఫ్యామిలీ రెస్టారెంట్, రైలుపేట, గుంటూరు నందు పనిచేయుటకు మేనేజర్, సూపర్‌వైజర్, క్యాషియర్, టెలికాలర్స్, చెఫ్స్, స్టీవార్డ్స్, రిసెప్షన్స్ (Male/Female) కావలెను. జీతం:15K +అకామిడేషన్. 6888866098, 8074688125

■ గుంటూరు నగరంలో బట్టల కంపెనీ నందు పనిచేయుటకు ఓవర్ లాకింగ్ మెషిన్ నడపటంలో అనుభవం ఉన్నవారు కావలెను✆8499999979

■ తెనాలిలో గల (Amazon లాజిస్టిక్స్) నందు పనిచేయుటకు టూవీలర్ కలిగిన డెలివరీ బాయ్స్ కావలెను. జీతం+ కమీషన్ 15000-30000✆7989939196,7386214432

■ మంగళగిరి, చిలకలూరిపేట, నరసరావుపేట ప్రముఖ బ్యాంక్ నందు పనిచేయుటకు గోల్డ్‌లోన్ మార్కెటింగ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మంచిజీతం+ ఇన్సెంటివ్, అ: ఇంటర్/డిగ్రీ. జీ: 17-19వేలు. 8096836114

■ గుంటూరు నగరంలో సెక్యూరిటీ గార్డు గా పని చేయుటకు 10th పాసై వయస్సు 50సం||రాలులోపు ఉన్న పురుషులు కావలెను. 9177744226, 9059662297

■ గుంటూరు అటోనగర్‌లోని ఆఫీసు నందు టాలీ కంప్యూటర్ నాలెడ్జ్, మార్కెటింగ్ సేల్స్, ఎకౌంటెంట్, అసోసియేషన్స్ ఆఫీసు వర్క్ వారు కావలెను. 9885882238, 9701959960, 9347976411

■ Vacancies in a Manufacturing Company at Auto nagar, Guntur. Prority for married women Candi dates. Qual: B.Tech (Electrical, Electronics & Computers) Send Resume Mail to rao@vasthi.com. Cont: 7396994384

■ Kanna School, Guntur require teachers to teach Maths (Lower classes), Mother Teachers, P.S and S.S (Higher classes) and Computers, Study hour teachers and Office assistant. Resume whatsapp - 9440644248

■ 100బెడ్స్ ఆయుర్వేదిక్ హాస్పిటల్, బాపట్ల రామసేతు క్యాంపస్ వెనుక, గోరంట్లలో పనిచేయుటకు 18-40సం|| వయస్సు గల స్త్రీ. పురుషులు కావలెను✆9440870099

■ Wanted Eng, Biology (6th-10th) Eng, Maths EVS (3rd-5th), P.E.T, Tutors & Ayas. NGO's Colony. 9701022900, 9110319031

■ Office Manager for IT Training & Placement Organisation in Bapatla if you are Organised and Tech-Savvy we want you Cont: 7893891422

■ Wanted Preprimary Mother Teachers, Chemistry, Physics, English, Maths, School Incharges and Vice Principals, PRO vide home tutions✆8885356929

■ PRO, ANM, GNM నర్సులు కావలెను. వాచ్‌మెన్ & ఆయా కావలెను. భర్త వాచ్‌మెన్‌గా భార్య ఆయాగా పనిచేయుటకు భార్య భర్తలు కావలెను. కనీస కాల వ్యవధి ఒక సంవత్సరం లేదా మించి పనికి సిద్ధపడిన వారు సర్టిఫికెట్స్‌తో సంప్రదించండి. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. యశ్రాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భగత్ సింగ్ సెంటర్, కొత్తపేట, గుంటూరు. సం: 9398281363, 9618955448

■ GNTఅరండల్‌పేట 16/3లోని ప్రముఖ సంస్థ నందు డోర్ టుడోర్ మార్కెటింగ్ చేయుటకు యువతీ యువకులు కావలెను. జీ:14000+కమీషన్, అ:10th ఆపైన, వ:18-30సం||✆7569525896,7004197286

■ ప్రముఖ MNC కంపెనీలో కన్సల్టెంట్‌గా పని చేయుటకు 10వ తరగతి పాసైన గృహిణులు, రిటైర్డ్ ఉద్యోగులు,పార్ట్‌టైమ్ అభ్యర్థులు కావలెను Age:30-65సం ✆9848647051,9059150774

■ గుంటూరు లోకల్ వారు మా సంస్థ నందు వర్క్ చేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. Qul:10th-డిగ్రీ,Sal:8000-10000+ఇన్సెంటివ్స్,గుంటూరు లోకల్‌వారుమాత్రమే✆8666053117, 8500488125

■ Need Recovery Executives & Lady Tele Caller's Guntur. Local candidates only Freshers only. Salary 9k & 15k, petrol and incentives additional. 8074367613, 6304535031

■ సిరి మహిళా సాధికారిక వెల్ఫేర్ సొసైటీ నందు ప్రోగ్రామ్‌మేనేజర్‌గా వర్క్‌చేయుటకు అభ్యర్థులు కావలెను. Qul:MSW. Resume ను smswsgunturti@gmail.com కు పంపగలరు✆7989827865, 9394728972

■ ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీలో వర్క్ చేయుటకు డోర్ టూ డోర్ మార్కెటింగ్ టీమ్స్, మార్కెటింగ్ టీమ్ లీడర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర|| 9603728554

■ Wanted Co-Ordinator's to work in a Christian Organization. Salary: 25,000/- ✆ 8618178750

■ మా ఆఫీసు తరుపున విజయవాడ నగరంలో ఫీల్డ్ వర్క్ చేయుటకు ఎంప్లాయిస్ కావలెను. 8688563557

■ గుంటూరు సిటీలో 12గం|| డ్యూటీ చేయుటకు అనుభవం గల సెక్యూరిటీ గార్డులు కావలెను. అర్హత: 10th, ఆకర్షణీయమైన జీతం+PF+ESI కలదు. సంప్ర|| 7731864444, 9246784654

■ విజయవాడలో A/C & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, బోర్డ్ డ్రైవర్స్-3, హెల్పర్స్-5, 30సం.లోపు జీ:18 - 25,000 ట్రైనింగ్ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 91771 77244

■ విజయవాడలో ఇంటి దగ్గరే వుండి పేషెంట్సని చూసుకొనుటకు మెడికల్ అనుభవం ఉన్న Female కేర్‌టేకర్ / నర్సులు కావలెను. రూమ్+భోజనం+మంచి జీతం ✆ 98853 99999

■ హరేకృష్ణ హోమ్‌కేర్ హైదరాబాద్‌నందు వృద్ధులకు, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K. Ph: 9640468899, 9640258899

■ MS కంపెనీ నందు టెలికాలర్స్ గా పనిచేయుటకు పార్ట్ టైమ్/ఫుల్ టైమ్, మేల్/ఫీమేల్ వెంటనే కావలెను. అర్హత: 10th, జీతం: 16,000 నుండి 18,000 వరకు. ఫోన్: 7416297427, 7032253968

■ ప్రముఖ బ్యాంకు మరియు కార్పొరేట్ సంస్థల యందు పర్మినెంట్ వర్క్ చేయడానికి ఫీమేల్ స్టాఫ్ అవసరం. TL, HR మేనేజర్స్ పైదైనా డిగ్రీ ట్రైనింగ్ ఇచ్చి జాబ్ ఇవ్వబడును. జీ: 17K to 35K ఇంట్రెస్ట్ ఉన్నవారు వెంటనే డీటెయిల్స్ వాట్సప్ చేయండి. Ph: 9885426966

■ ధానలకు విలేకర్లు కావలెను. ఆంధ్రాడైలీ దినపత్రిక & జిల్లా, డివిజన్ నిర్వాహణ, ప్రతివార్త క్లిప్పింగ్‌కు పారితోషికం. యాడ్స్ స్టాఫ్ + మంచిజీతం + అక్రిడేషన్. సం|| ✆ 94919 57882. ధన్‌వాడ్.